RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 | సంచిక : 215 | సోమవారం 03 - 03 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## ఏపీలో వాహనదారులకు భారీ షాక్!




ఏపీలో వాహనదారులకు పోలీసు శాఖ షాకిచ్చింది. మోటారు వాహనాల చట్టం అమల్లో ఉన్నప్పటికీ అందులో నిబంధనల్ని పాటించకుండా యథేచ్ఛగా రహదారులపై వాహనాలు నడుపుతున్న వారిపై కొరడా ఝళిపించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఈ మేరకు తాజాగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను చూపిస్తున్నారు. దీంతో ఇక నుంచి ఏపీలో వాహనాలు నడిపేవారు ఆర్సీ, లైసెన్స్, ఇన్సూరెన్స్ సహా అన్ని పత్రాలు, హెల్మెట్ తీసుకుని వెళ్లాల్సిందే. రాష్ట్రంలో రహదారులపై వాహనాలు నడిపే ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, లారీలు, ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లపై మోటారు వాహన చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఇప్పటివరకూ నిబంధనలపై అవగాహన కల్పించామని, రేపటి నుంచి భారీ జరిమానాలు తప్పవని పోలీసులు ప్రకటించారు. అంతే కాదు ఏ నిబంధన ఉల్లంఘిస్తే ఎంత జరిమానా విధిస్తారో కూడా వివరాలు వెల్లడించారు.

## నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారు.... దాని ప్రకారమే నడుచుకుంటున్నా



- హైదరాబాద్ కవాడిగూడలో కిషన్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రెస్ మీట్
- రెండు తెలుగు రాష్ట్రాల కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారని వెల్లడి
- వరంగల్ ఎయిర్ పోర్టు క్లియరెన్స్ తన హయాంలో జరగడం సంతోషదాయకమని వివరణ
- ఒకప్పుడు వరంగల్ ఎయిర్ పోర్టు ఆసియాలోనే అతి పెద్దదని స్పష్టీకరణ

అమరావతి : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేడు హైదరాబాద్ లోని కవాడిగూడలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... తాను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారని... నువ్వు కేవలం ఆంధ్రప్రదేశ్ కోసం మాత్రమే పని చేయకుండా, రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేయాలి అని గైడెన్స్ ఇచ్చారని వెల్లడించారు. ఏపీ విమానయాన రంగం అభివృద్ధికి ఎంత కృషి చేస్తావో, తెలంగాణ విమానయాన మిగతా..2లో

# తెలంగాణకు భారాస, భాజపా ఏం చేశాయి?

ఆడబిడ్డలు ఆశీర్వదిస్తే రేవంత్‌రెడ్డి మరో 15..


20ఏళ్లు సీఎంగా కాంగ్రెస్ అధికారంలో ఉంటే ..

- ఐదేళ్ల క్రితం ఇక్కడి నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం
- పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పండబెట్టారని భారాస నేతలను అడుగుతున్నా.
- భారాస, భాజపా నాయకుల తప్పుడు ప్రచారాన్ని రైతులు తిప్పికొట్టాలి
- పాలమూరు రంగారెడ్డికి 60 టీఎంసీల నీటి కేటాయింపులు పదేళ్ల నుంచి పెండింగ్

వనపర్తి: వనపర్తి తనకు చదువుతో పాటు సంస్కారం నేర్పించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వనపర్తి విద్యార్థిగా తెలంగాణకు వన్నెతెచ్చాడనే కీర్తి తీసుకొస్తానని హామీ ఇచ్చారు.స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన-ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. "గతంలో వనపర్తి రాజకీయాల్లో కక్షలు, ధన ప్రభావం ఉండేది కాదు. ఐదేళ్ల క్రితం ఇక్కడి నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే రాజకీయాలను మిగతా..2లో



## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద 9వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు




- ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో చిక్కుకుపోయిన 8 మంది
- ఇవాళ నాలుగు మృతదేహాలు వెలికితీసే అవకాశం!

## నేను హిందువుగానే పుట్టాను.. హిందువుగానే చనిపోతాను..



న్యూఢిల్లీ : : కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఇటీవల తమిళనాడులో ఈశా యోగా కేంద్రంలో సద్గురు జగ్గీ వాసుదేవ్ తో కలిసి మహాశివరాత్రి వేడుకల్లో వేదికను పంచుకోవడం కాంగ్రెస్ లో కలకలం రేపుతుంది. కర్ణాటక సహకారమ మంత్రి కేఎన్ రాజణ్ణ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని విమర్శించిన మిగతా..2లో

## తిరుమల కొండపై వసతి గదుల కేటాయింపులో కొత్త రూల్... గమనించారా?



- ఇకపై దర్శన టికెట్ ఉంటేనే వీఐపీలకు గదుల కేటాయింపు
- దళారీ వ్యవస్థకు చెక్ పెట్టేలా టీటీడీ నిర్ణయం
- ఈ విధానం మెరుగైన ఫలితాలు ఇస్తోందన్న బోర్డు వర్గాలు

# ఏమిటీ కేఎస్ఎస్? టీడీపీలో ఈ కొత్త వ్యవస్థ ఎలా పని చేస్తుంది?

- ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవరూ తనను టికెట్లు అడగొద్దన్న చంద్రబాబు..
- ఇప్పటివరకు పార్టీ తీరుకు భిన్నంగా కొత్త కాన్సెప్టును తెర మీదకు తీసుకొచ్చారు.
- తెలుగుదేశం పార్టీలో తాను మొదలు కొని ప్రతి ఒక్కరూ కేఎస్ఎస్ సభ్యులుగానే ఉండా
- పురుషులతో పాటు మహిళలు సమానంగా నాయకత్వం పెరగాలి
- కేఎస్ఎస్ లుగా వారికి కేటాయించిన 60 మంది బాగోగులను పట్టించుకోవాలి



అమరావతి : ఏమిటీ కేఎస్ఎస్? టీడీపీలో ఈ కొత్త వ్యవస్థ ఎలా పని చేస్తుంది? భిన్నంగా ఆలోచించే గుణం టీడీపీ అధినేత.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎక్కువ. ఆయనతో వచ్చే చిక్కేమంటే.. ఆలోచనలు అద్భుతంగా ఉంటాయి. కానీ.. వాటి అమలు విషయంలోనే తేడా కొట్టేస్తూ ఉంటుంది.

## మంత్రి పదవిపై గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆసక్తికర వ్యాఖ్యలు



ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి

ఇప్పటివరకు దక్కని మంత్రి పదవి

తనకేమీ అసంతృప్తి లేదన్న గోరంట్ల


ఎన్టీఆర్ విధేయుడ్ని, చంద్రబాబు వ్యతిరేకిని అనే వాదనలో నిజం లేదని వెల్లడి

## కేసీఆర్ పాలమూరు ద్రోహి : సీఎం రేవంత్రెడ్డి



హైదరాబాద్ : నేడు వనపర్తిలో ప్రజా పాలన ప్రోగ్రాంలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. వనపర్తి అంటే తనకు ఎనలేని గౌరవం అన్నారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన వనపర్తికి, తెలంగాణకు కీర్తి తెచ్చేలా పని చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళలకు పెద్దపీఠ వేసే ప్రభుత్వం అని రేవంత్ తెలియజేశారు. రూ. 1000 కోట్ల సోలార్ పవర్ ప్రాజెక్టులు తెలంగాణ మహిళా పారిశ్రామిక వేత్తలకు ఇచ్చామని అన్నారు. ఆడబిడ్డలే స్వయంగా 1000 బస్సులు ఆర్టీసీకి అద్దెకు ఇచ్చి ఆదాయం పొందేలా ఏర్పాటు చేశామని అన్నారు. ఆదర్శ పాఠశాలలు నిర్వహణ మిగతా..2లో

## సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా..!



### సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ

హైదరాబాద్ : సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా..? అని ప్రశ్నిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఇంకెప్పుడు ప్రారంభిస్తారు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయంలో నూనె పంటలకు ప్రోత్సాహం కల్పిస్తే కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందుతుందన్నారు. ఎన్నికల కోడ్‌తో ముడిపెట్టకుండా.. తక్షణమే సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను తెరిచేలా ఆదేశాలు ఇవ్వండని సీఎంను హరీశ్‌రావు కోరారు.

## ఏపీలో 7 ఎయిర్ పోర్టులు.. తెలంగాణాలో మామునూరు రెండోది..



"హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరం వరంగల్.. చరిత్రాత్మక నగరం ఓరుగల్లులో విమానాశ్రయం కావాలనే డిమాండ్ ఉంది

మమునూరు ఎయిర్ పోర్ట్.. స్వాతంత్రం రాకముందు ఈ విమానాశ్రయం ఎంతో ఉపయోగపడింది

# బీజేపీ జాతీయాధ్యక్ష పదవి.. వరించేది ఎవరిని.. షార్ట్ లిస్ట్‌లో ఉన్నదెవరు..?

ఈ మేరకు ఆ 6 రాష్ట్రాల్లో అధ్యక్ష ఎన్నికల కసరత్తు తీవ్రతరమైంది

దేశంలోని 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అంతర్గత ఎన్నికలు పూర్తయ్యాయి

మరోవైపు జాతీయాధ్యక్షుడిగా ఎవరిని ఎంపిక చేస్తారన్న విషయంపై విస్తృతంగా చర్చ

ఎవరూ ఊహించని నేతలను తెరపైకి తెస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్న బీజేపీ అగ్ర నాయకత్వం



భారతీయ జనతా పార్టీ కొత్త జాతీ యాధ్య క్షుడి ప్రకటన మరో వారం, పది రోజుల్లో రానుంది. పార్టీ నియ మావళి ప్రకారం జాతీ యాధ్య క్షుడి ఎన్నిక జరగాలంటే దేశంలోని కనీసం సగం రాష్ట్రాల్లో సం స్థాగత ఎన్నికల ప్రక్రి య పూర్తి కావాలి. అయి తే రాష్ట్రాల్లో సంస్థా గత ఎన్నికలు జా ప్యం కావడం, వివిధ రా ష్ట్రా ల్లో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో బీజేపీ జాతీయాధ్యక్షుడి ఎన్నిక ఆలస్యమవుతూ వచ్చింది. ఇప్పటి వరకు మిగతా..2లో

## ఏపీలో వాహనదారులకు భారీ షాక్!

మొదటి పేజి తరువాయి

దీని ప్రకారం హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే వారితో పాటు వెనుక సీట్లో కూర్చొన్న వారికి సైతం వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధిస్తారు. ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపితే మొదటిసారి 2 వేలు, రెండోసారి 4 వేలు జరిమానా విధిస్తారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5 వేలు జరిమానా కట్టాల్సి ఉంటుంది. పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోతే 1500 జరిమానా ఉంటుంది. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ వాడితే తొలిసారి 1500, రెండోసారి 10 వేలు జరిమానా విధిస్తారు. ఆటోవాలాలు యూనిఫాం లేకుండా వాహనం నడిపితే తొలిసారి 150, రెండోసారి 300 జరిమానా విధిస్తారు. వాహనాలు రిజిస్ట్రేషన్ లేకుండా, ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకోకుండా నడిపితే తొలిసారి 2 వేలు, రెండోసారి 5 వేలు జరిమానా విధిస్తారు. అతి వేగంగా వాహనం నడిపితే వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారు. బైక్ పై ట్రిపుల్ రైడింగ్ చేస్తే వెయ్యి రూపాయలు జరిమానా ఉంటుంది. వాహనాల రేసింగ్, వేగం పెంచే ప్రయత్నాలు చేస్తే తొలిసారి 5 వేలు, రెండోసారి 10వేలు జరిమానా విధిస్తారు. హైకోర్టు చెప్పింది. పోలీసులు పని చేయడం మొదలు పెట్టారు. మరి హైకోర్టు చెప్పేవరకూ పోలీసులు ఏం చేసినట్టు.సరే ఈ విషయం కాస్త ప్రక్కన పెట్టి ఆలోచిద్దాం. ట్రాఫిక్ పోలీసులు మార్చి 1 నుంచి ట్రాఫిక్ జరిమానాలు ప్రకటించారు.అసలు సామాన్య, మధ్యతరగతి ప్రజలు వీటిని చెల్లించగలరా. పోలీసు అధికారులు ఒక్కసారి ప్రజల స్థానంలో ఉండి ఆలోచించండి.నిజమే మీ ప్రకారం ట్రాఫిక్ నిబంధనలు ఉండాలి.అప్పుడే క్రమశిక్షణ ఉంటుంది అనేది మీ భావన. కానీ సామాన్య,మధ్యతరగతి ప్రజలు మీరు విధించే జరిమానా కట్టగలిగే స్థోమత లో ఉన్నారా? లేదా? ప్రభుత్వం చెప్పినట్టు ప్రజల సగటు ఆదాయం 2 లక్షలు అనుకొనే భ్రమలో ఇంతంత జరిమానాలు విధిస్తున్నారా? ఈ రోజు ప్రతి ఒక్కరికి ద్విచక్రవాహనం అవసరం. కానీ అదే సమయంలో పోలీసులు పేర్కొన్న వాటిల్లో ఎదో ఒకటి ప్రతి ఒక్కరి దగ్గర ఉండదు. అలాంటప్పుడు ప్రతి ఒక్కరు జరిమానా ఎదో రూపంలో కట్టాల్సిందే. హైకోర్టు హెల్మెట్ అలవాటు చేయమని చెప్పింది. ఇంత భారీగా జరిమానాలు వేయమని ఎక్కడా చెప్పలేదు. అలా అని మనం సింగపూర్ లో కూడా లేము. నిబంధనలు పెట్టి జరిమానా విధించడానికి. సింగపూర్ లాంటి చోట్ల ప్రజల ఆర్థిక స్థితి బాగుంటుంది. ఆ దేశం నిర్మాణం నుంచి అన్ని విషయాల్లో క్రమశిక్షణ తో మొదలైంది. మన దేశం, మన రాష్ట్రాలు అలా కాదు. వెనుకబాటుతో ప్రారంభం అయ్యాయి. నేటికీ ప్రజల జీవితాలు గొప్పగా లేవు. ఆర్థిక పరిస్థితులూ గొప్పగా లేవు. ప్రభుత్వ ఉద్యోగి మినహా మరెవరి ఆర్థిక పరిస్థితి బాగుందో చెప్పండి. ఇంత జరిమానాలు చెల్లించే స్థితిలోనే సంపాదన లేనప్పుడు రోడ్డు మీదకు టూవీలర్స్ మీద తిరగడం కూడా చాలా కష్టం. పోలీసులు ప్రకటించిన జరిమానా లు కట్టడం కన్నా టూవీలర్స్ అమ్ముకొని కాళ్ళకు పని చెప్పడమో లేదా బస్సుకు వెళ్లడమో బెటర్ అనిపిస్తుంది.

## నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారు.... దాని ప్రకారమే నడుచుకుంటున్నా

మొదటి పేజి తరువాయి

రంగం అభివృద్ధి కోసం కూడా అంతే పాటుపడాలి అని చెప్పారు అని వివరించారు. కేంద్రమంత్రిగా ఎంతో అనుభవం ఉన్న కిషన్ రెడ్డి కూడా తనకు మార్గదర్శిగా నిలిచారని, పెద్దల అనుభవాన్ని ఆసరాగా చేసుకుని తాను ముందుకు పోతున్నానని రామ్మోహన్ నాయుడు తెలిపారు. తాజాగా, వరంగల్ ఎయిర్ పోర్టుకు తన హయాంలోనే క్లియరెన్స్ రావడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. వరంగల్ ఎయిర్ పోర్టు గతంలో ఆసియాలోనే అతి పెద్ద విమానాశ్రయంగా ఉండేదని అన్నారు. 1981 వరకు వరంగల్ ఎయిర్ పోర్టులో ఏదో ఒక కార్యకలాపం జరుగుతూనే ఉండేదని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక దేశ విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైందని అన్నారు. గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 79 నుంచి 150కి పెరిగిందని చెప్పారు. చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని, ఇవాళ వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు క్లియరెన్స్ శుభవార్తను మీతో పంచుకోవడం సంతోషదాయకమని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం క్లియరెన్స్ ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అని తెలిపారు. వరంగల్ వంటి పెద్ద నగరంలో ఎయిర్ పోర్టు విషయంలో గతంలో అడుగులు ముందుకు పడలేదని, ఇప్పుడది నెరవేరిందని అన్నారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద 9వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు

హైదరాబాద్ : ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది గల్లంతవడం తెలిసిందే. వారు బతికుండే అవకాశాలు పూర్తిగా అడుగంటిపోయాయి. మృతదేహాల వెలికితీతకు సహాయక చర్యలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇవాళ 9వ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీ, నేవీ, ర్యాట్ హోల్ మైనర్స్, పోలీసులు, హైడ్రా టీమ్, సింగరేణి బృందం, పలు ప్రైవేటు కన్ స్ట్రక్షన్ కంపెనీల బృందాలు తవ్వకాలు ముమ్మరం చేశాయి. కాగా, ఇవాళ నాలుగు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిరంతరంగా నీటి ఊట వస్తుండడంతో తవ్వకాలకు అడ్డంకిగా మారుతోంది. పూడికను, కత్తిరించిన టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలను బయటికి తరలించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కన్వేయర్ బెల్ట్ ఇప్పటికీ అందుబాటులోకి రాకపోవడంతో సహాయక చర్యల్లో ఆశించిన వేగం కనిపించడంలేదు! కాగా, సహాయక బృందాలు షిఫ్టుకు 120 మంది చొప్పున 3 షిఫ్టుల్లో పనిచేస్తున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి బృందాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయి. సహాయక చర్యల్లో మొత్తం 18 ఏజెన్సీలు, 700 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.

## నేను హిందువుగానే పుట్టాను.. హిందువుగానే చనిపోతాను..

మొదటి పేజి తరువాయి

వారితో శివకుమార్ వేదికను ఎలా పంచుకోగలరని ప్రశ్నించారు. రాహుల్ గురించి తెలియదని సద్గురు స్వయంగా చెప్పారన్నారు. రాహుల్ గాంధీ గురించి ఏం మాట్లాడారో తన కంటే శివకుమార్ కే బాగా తెలుసన్నారు. ఇప్పుడు అలాంటి వారితో వేదిక పంచుకోవడం సముచితమో కాదో వారు సమాధానం చెప్పాలన్నారు.


'పార్టీకి సమాచారం అందించారు'

ఈ వ్యవహారంపై డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేష్ స్పందిస్తూ.. పార్టీకి సమాచారం ఇచ్చిన తర్వాతే తాను అలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. డీకే సురేష్ మీడియాతో మాట్లాడుతూ.. శివకుమార్ ప్రధాని నరేంద్ర మోడీని కలిసినప్పుడల్లా పార్టీ హైకమాండ్ కు ముందుగానే సమాచారం ఇచ్చారన్నారు. ఈశా ఫౌండేషన్ మహాశివరాత్రి కార్యక్రమంలో పాల్గొనడం గురించి డీకే శివకుమార్ పార్టీకి తెలియజేశారని స్పష్టం చేశారు. సద్గురు స్వయంగా ఇంటికి ఆహ్వానించడం వల్లే తమ కుటుంబం ఆ కార్యక్రమానికి హాజరైనట్లు చెప్పుకొచ్చారు. కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు కూడా అయిన డీకే శివకుమార్ బుధవారం కోయంబత్తూరులో జరిగిన మహాశివరాత్రి వేడుకలకు హాజరయ్యారు. దీనికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా హాజరయ్యారు.

డీకే శివకుమార్ ఏం చెప్పారంటే..?

డీకే శివకుమార్ తన సందర్శనను సమర్థించుకున్నారు. తన విశ్వాసం గురించి స్పష్టంగా చెప్పారు. 'నేను హిందువుగా పుట్టాను.. హిందువుగానే మరణిస్తా' అని అన్నారు. సద్గురు కర్ణాటకకు చెందినవారని.. ఆయన కావేరీ నీటి కోసం పోరాడుతున్నారని డీకే శివకుమార్ చెప్పారు. ఆయన వచ్చిన స్వయంగా ఆహ్వానించారని డీకే వెల్లడించారు. సద్గురు గొప్ప పని చేస్తున్నాడని.. వివిధ రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు, నాయకులు అక్కడ ఉన్నారని.. కాబట్టి తానో ంచఅక్కడికి వెళ్లానని.. ఇది నా వ్యక్తిగత నమ్మకమని శివకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. "నా నియోజకవర్గంలో దాదాపు 100 అడుగుల ఎత్తున్న యేసుక్రీస్తు విగ్రహం ఉంది. స్థానిక నియోజక వర్గ ప్రజలే క్రీస్తు విగ్రహాన్ని నిర్మించారు. అప్పుడు బీజేపీ వాళ్లు నన్ను 'యేసుకుమార' అని పిలిచారు. నేను అన్ని మతాలను, అన్ని కులాలను నమ్ముతాను. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం సమాజంలోని ప్రతి ఒక్కరినీ కలుపుకొని వెళ్లడం.. కాబట్టి ఇది కొంతమందికి నచ్చవచ్చు, కొందరికి నచ్చకపోవచ్చు. " అని డీకే శివకుమార్ అన్నారు.

## తిరుమల కొండపై వసతి గదుల కేటాయింపులో కొత్త రూల్... గమనించారా?



అమరావతి : తిరుమల కొండపై వీఐపీలకు వసతి గదుల కేటాయింపు విధానంలో టీటీడీ కొత్త రూల్ తీసుకు వచ్చింది. ఇకపై వీఐపీలు దర్శన టికెట్ తీసుకుని వస్తేనే వారికి తిరుమలలో వసతి గదులు కేటాయిం చనున్నారు. టీటీడీ ఈ నిర్ణయం తీసుకోవడానికి గట్టి కారణమే ఉంది. తిరుమల కొండపైకి వచ్చే యాత్రికులకు వసతి కల్పించేందుకు టీటీడీ 7,500 గదులను అందుబాటులో ఉంచింది. వీటిలో 3,500 గదులను సామాన్య భక్తులకు కేటాయిస్తారు. అడ్వాన్స్ బుకింగ్ కింద 1,580 గదులు, టీటీడీకి విరాళాలు ఇచ్చే భక్తులకోసం 400 గదులు, ఆన్ అరైవల్ కింద మరో 450 గదులు కేటాయిస్తున్నారు. మిగిలిన గదులను కరెంట్ బుకింగ్ విధానంలో వీఐపీల కోసం కేటాయిస్తున్నారు. అయితే, వీఐపీలకు కేటాయించే ఈ గదులను దళారీలు ఆధార్ కార్డుల ద్వారా పొంది, వారి అధీనంలో ఉంచుకునేవారు. ఈ గదులను రెండ్రోజుల పాటు ఉపయోగించుకునే వీలుండడంతో... రోజుకు ఒక భక్తుడికి చొప్పున, లేకపోతే ఇద్దరు ముగ్గురు భక్తులకు కలిపి ఈ గదులను అద్దెకు ఇస్తూ దళారీలు పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారు. దాంతో దళారీ వ్యవస్థకు చెక్ పెట్టేందుకు టీటీడీ తాజా నిబంధన తీసుకువచ్చింది. ఇకపై దర్శన టికెట్ ఉన్న వీఐపీ వస్తేనే ఈ గదులు కేటాయిస్తారు. పద్మావతి విచారణ కేంద్రం, ఎంబీసీ, టీబీ కౌంటర్లలో ఆధార్ కార్డు, దర్శన టికెట్ ను చూపించి వీఐపీలు ఈ గదులు పొందాల్సి ఉంటుంది. ఈ విధానం ఎంతో మెరుగైన ఫలితాలు ఇస్తోందని టీటీడీ వర్గాలు చెబుతున్నాయి.

# తెలంగాణకు భారాస, భాజపా ఏం చేశాయి?

మొదటి పేజి తరువాయి



కలుషితం చేశారు. కేసీఆర్ పదేళ్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మోదీ 12 ఏళ్లుగా ప్రధానిగా ఉన్నారు. తెలంగాణకు భాజపా, భారాస ఏం చేశాయి? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ జరిగిందా? లేదా? చెప్పాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నా. భారాస, భాజపా నాయకుల తప్పుడు ప్రచారాన్ని రైతులు తిప్పికొట్టాలి. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నా ఎక్కడైనా కోతలు విధించామా? రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామా?లేదా? మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నాం. 65 లక్షల మంది మహిళలు స్వయంసహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. సభ్యుల సంఖ్య కోటికి చేర్చాలని ప్రయత్నిస్తున్నాం. కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేయాలని కృషి చేస్తున్నాం.

ఆడబిడ్డలు ఆశీర్వదిస్తే మరో 15..20 ఏళ్లు సీఎంగా..

ఆడబిడ్డలు ఆశీర్వదిస్తే రేవంత్‌రెడ్డి మరో 15.. 20ఏళ్లు సీఎంగా కాంగ్రెస్ అధికారంలో ఉంటే .. తమ బతుకు బస్టాండ్ అవుతుందని భాజపా, భారాస నేతలు భయపడుతున్నారు. పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పండ బెట్టారని భారాస నేతలను అడుగుతున్నా. కృష్ణా జలాలను ఏపీ సర్కారు రాయలసీమకు కొల్లగొట్టుకు పోతుందంటే అందుకు కారణం కేసీఆర్. 811 టీఎంసీల్లో 511 టీఎంసీలు ఆంధ్రాకు తీసుకెళ్లండని కేసీఆర్ సంతకం పెట్టారు. ఆ సంతకమే ఇవాళ తెలంగాణ రైతాంగానికి శాపంగా మారింది. ఎస్ఎల్బీసీ పాపాల భైరవుడు కేసీఆర్ కాదా? పదేళ్ల భారాస పాలనలో ఎస్ఎల్బీసీ పనులు ఆగిపోవడం వల్లే కుప్పకూలింది. టన్నెల్‌లో 8మంది ప్రాణాలు పోవడానికి కారణం కేసీఆర్. కేసీఆర్‌ను నమ్మినందుకే పాలమూరు పడావు పడింది. అప్పుడే నన్ను దిగు..దిగు అని కేటీఆర్, హరీశ్‌రావు, కవిత అంటున్నారు. పాలమూరు రైతు బిడ్డ సీఎం అయితే చూసి ఓర్వలేరా? కేసీఆర్.. మీరు ఏలడానికి పుడితే.. మేం బిచ్చమెత్తుకునేందుకు పుట్టామా? పాలమూరు ప్రజలకు తెలివితేటలు లేవా? మీ మాదిరిగా మేం చదువుకోలేదా?

కిషన్‌రెడ్డి సైంధవుడిలా అడ్డు పడుతున్నారు

మామునూరు ఎయిర్ పోర్టు ప్రధాని మోదీ ఇచ్చారు.. నేనే తెచ్చానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెబుతున్నారు. అదే నిజమైతే.. మెట్రో రాలేదు, ఆపింది మోదీనే కదా? మూసీ ప్రక్షాళనకు నిధులు రాలేదు.. ఆపింది మోదీనే కదా?. రీజినల్‌రింగ్ రోడ్డు ఉత్తరభాగం నేనే తెచ్చానని కిషన్‌రెడ్డి చెబుతున్నారు. దక్షిణ భాగం ఆగిపోయింది. ఆపింది మీరే కదా? పాలమూరు రంగారెడ్డికి 60 టీఎంసీల నీటి కేటాయింపులు పదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. ఆపింది మీరు కాదా? వస్తేనేమో ఆయన ఖాతాలో రాసుకుంటారు.. రాకపోతేనే రేవంత్‌రెడ్డి ఏం చేయలేదంటారు. సికింద్రాబాద్‌లో వరద బాధితులకు కిషన్‌రెడ్డి ఏం చేశారు. నా కంటే చిన్నోడు రాష్ట్రానికి సీఎం అయ్యిండని కిషన్‌రెడ్డికి కడుపుమంట. కిషన్‌రెడ్డీ.. మీ దగ్గర మోదీ, ఈడీ, సీబీఐ ఉండొచ్చు. ఎంతకాలం ఈడీ, సీబీఐని చూపించి బెదిరిస్తారు? మేం ఎవరికీ భయపడం. మోదీ మనకు ఏదో ఒకటి చేయాలనే ఆలోచనలోనే ఉన్నారు. మోదీ చేయాలనుకున్నా.. కిషన్‌రెడ్డి సైంధవుడిలా అడ్డు పడుతున్నారు. తన రహస్య మిత్రుడు దిగిపోయాడని కిషన్‌రెడ్డి బాధపడుతున్నారు." అని సీఎం ప్రశ్నించారు.

## బీజేపీ జాతీయాధ్యక్ష పదవి.. వరించేది ఎవరిని.. షార్ట్ లిస్ట్‌లో ఉన్నదెవరు..?

మొదటి పేజి తరువాయి

దేశంలోని 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అంతర్గత ఎన్నికలు పూర్తయ్యాయి. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల యూనిట్లు కలుపుకుంటే మొత్తం 36. ఇందులో సగం పూర్తి కావాలంటే.. మరో 6 రాష్ట్రాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అప్పుడే జాతీయాధ్యక్షుడి ఎన్నిక చేపట్టేందుకు మార్గం సుగమమవుతుంది. ఈ మేరకు ఆ 6 రాష్ట్రాల్లో అధ్యక్ష ఎన్నికల కసరత్తు తీవ్రతరమైంది. తదుపరి అసెంబ్లీ ఎన్నికలు జరుపుకోనున్న రాష్ట్రాలైన తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అసోం, గుజరాత్ సహా రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఈ జాబితాలో ఉన్నట్టు తెలిసింది. వీటిలో బిహార్‌లో ఈ ఏడాది చివర్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, అధ్యక్ష మార్పు ఉండకపోవచ్చని, ప్రస్తుత అధ్యక్షుడికే కొనసాగింపు ఇవ్వవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు జాతీయాధ్యక్షుడిగా ఎవరిని ఎంపిక చేస్తారన్న విషయంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఎవరూ ఊహించని నేతలను తెరపైకి తెస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్న బీజేపీ అగ్ర నాయకత్వం ఈసారి జాతీయాధ్యక్షుడి విషయంలోనూ అలాగే వ్యవహరించవచ్చని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. మార్చి 15 తర్వాత మంచి రోజులు లేవు కాబట్టి ఈలోగానే కొత్త అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

పేరు ప్రతిపాదించండి %-% రాష్ట్రాలకు ఆదేశం

ఇదిలా ఉంటే.. జాతీయాధ్యక్షుడి కోసం పేర్లను ప్రతిపాదించాల్సిందిగా రాష్ట్ర యూనిట్లకు బీజేపీ కేంద్ర నాయకత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత బీజేపీ జాతీయాధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా (జేపీ నడ్డా) పదవీకాలం పూర్తయినప్పటికీ, ఆయనకు తాత్కాలికంగా పదవీకాలాన్ని పొడిగిస్తూ.. కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరిగే వరకు అధ్యక్ష బాధ్యతల్లో కొనసాగే వెసులుబాటు కల్పించిన విషయం తెలిసిందే. బీజేపీ జాతీయాధ్యక్షుడిగా జేపీ నడ్డా 2019లోనే పగ్గాలు చేపట్టినప్పటికీ%%% 2020లో ఆయన ఎన్నికకు అధికారిక ముద్ర పడింది. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆయన పదవీకాలాన్ని 2024 జులై వరకు పొడిగించారు. మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జేపీ నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలను అప్పగించారు. ఆ వెంటనే జాతీయాధ్యక్షుడి ఎన్నిక నిర్వహించి కొత్తవారికి బాధ్యతలు అప్పగించాల్సి ఉన్నప్పటికీ.. హర్యానా, జార?ండ్, మహారాష్ట్ర, జమ్ము-కాశ్మీర్, ఢిల్లీ రాష్ట్రాల్లో వరసగా అసెంబ్లీ ఎన్నికలు జరగడంతో తాత్కాలికంగా వాయిదా వేస్తూ వచ్చారు. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు కూడా ముగిసిన నేపథ్యంలో.. అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ వేగవంతమైంది.

పరిశీలనలో వివిధ సమీకరణాలు

కీలక పదవులను అప్పగించే విషయంలో ఏ రాజకీయ పార్టీ అయినా సామాజిక, ప్రాంతీయ, మత, లింగ సమీకరణాలను పరిశీలిస్తుంది. తద్వారా ఆయా వర్గాలకు ప్రాధాన్యత కల్పించినట్టు సందేశాన్ని పంపిస్తూ.. ఎన్నికల సమయంలో లబ్ది పొందాలని చూస్తుంది. ఇప్పుడు బీజేపీ జాతీయాధ్యక్షుడి ఎన్నిక విషయంలోనూ పార్టీ అగ్రనాయకత్వం వివిధ సమీకరణాలను బేరీజు వేసుకుంటోంది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తర్వాత దక్షిణాది రాష్ట్రాల నుంచి అధ్యక్ష బాధ్యతలను ఎవరూ చేపట్టలేదు.

2002-2004 మధ్యకాలంలో వెంకయ్య నాయుడు బీజేపీ జాతీయాధ్యక్షుడిగా పనిచేయగా, ఆయన కంటే ముందు జానా కృష్ణమూర్తి 2001-2002 మధ్యకాలంలో, బంగారు లక్ష్మణ్ 2000-2001 మధ్యకాలంలో ఈ పదవిని అందుకున్న దక్షిణ భారతీయులుగా రికార్డుల్లో ఉన్నారు. హిందీ మాట్లాడే రాష్ట్రాలతో పాటు మరికొన్ని ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ విస్తరించి, బలంగా పాతుకుపోయినప్పటికీ.. దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక మినహా మరెక్కడా ఆ పార్టీకి అధికారం దక్కలేదు. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం తెలంగాణ నుంచి కూడా ప్రాతినిథ్యం కనిపిస్తున్నప్పటికీ..

అసెంబ్లీ ఎన్నికల్లో ఇంకా తృతీయస్థానంలోనే ఉంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పార్టీ విస్తరణ అనుకున్నట్టుగా ముందుకు సాగడం లేదు. దీంతో దక్షిణాది ప్రజల భావోద్వేగాలను పసిగట్టి, అందుకు తగ్గ వ్యూహాలతో ముందుకెళ్లాలంటే దక్షిణాదికి చెందిన నేతకే అప్పగిస్తే ఫలితం ఉంటుందని అగ్రనాయకత్వం భావిస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి రేసులో ఎవరున్నారన్నది పరిశీలిస్తే.. బీజేపీ సంస్థాగత వ్యవహారాల జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ దక్షిణాదిన కర్ణాటకకు చెందినవారే. ఆయన జాతీయస్థాయిలో అధ్యక్షుడి తర్వాత అత్యంత ప్రాధాన్యత కల్గిన పదవిలో పనిచేస్తున్నారు. దేశవ్యాప్తంగా లోతైన అవగాహన ఉంది. పైపెచ్చు బీజేపీ సైద్ధాంతిక మాతృసంస్థ "రాష్ట్రీయ స్వయం సేవక్ " నుంచి వచ్చారు. కాబట్టి ఆయన పేరును పరిశీలించవచ్చని కొన్ని కథనాలు వినిపిస్తున్నాయి. అలాగే బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయాధ్యక్షుడిగా ఉన్న డా. కే. లక్ష్మణ్ (తెలంగాణ), మహిళా మోర్చా జాతీయాధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ (తమిళనాడు)కూడా దక్షిణాదికి చెందినవారే.

పైగా బీజేపీ అనుబంధ విభాగాలకు జాతీయాధ్యక్షులుగా పనిచేస్తున్నందున వారికి జాతీయస్థాయి రాజకీయాలపై అవగాహన ఇప్పటికే ఉంది. వీరిలో వనతి శ్రీనివాసన్ మహిళ కావడంతో ఆ సమీకరణాల్లోనూ ఆమెకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. బీజేపీ ఇప్పటి వరకు రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, లోక్‌సభ స్పీకర్ సహా మరెన్నో పదవులను మహిళలకు కట్టబెట్టినప్పటికీ, ఆ పార్టీ జాతీయాధ్యక్ష పదవిలో ఇప్పటి వరకు ఒక్క మహిళ కూడా లేదు. చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేసిన కమలనాథులు.. అధ్యక్ష పదవిని సైతం మహిళ చేతిలో పెట్టి జనాభాలో సగం ఉన్న మహిళల మనసు గెలుచుకునే ప్రయత్నాలు చేయవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జాతీయాధ్యక్షుడి రేసులో వీరితో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి (తెలంగాణ), ప్రహ్లాద్ జోషి (కర్ణాటక) పేర్లు కూడా వినిపించాయి. అయితే ఇద్దరూ అనాసక్తి ప్రదర్శించినట్టు తెలిసింది. ఇక ఉత్తరాది రాష్ట్రాల నుంచి భూపేంద్ర యాదవ్, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్ ఖట్టర్ వంటి నేతల పేర్లు రేసులో వినిపిస్తున్నాయి. అలాగే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలిచినప్పటికీ.. ముఖ్యమంత్రి పదవికి దూరమైన మాజీ సీఎం వసుంధర రాజే పేరు సైతం అధ్యక్ష పదవి రేసులో వినిపిస్తోంది. పార్టీలో ప్రధాన కార్యదర్శిగా ఉన్న సునీల్ బన్సల్, మహారాష్ట్ర బీజేపీ నేత వినోద్ తావ్డేలు సైతం రేసులో ఉన్నారు.

## ఏమిటీ కేపీఎస్? టీడీపీలో ఈ కొత్త వ్యవస్థ ఎలా పని చేస్తుంది?



మొదటి పేజి తరువాయి

ఆయన చెప్పిన మాటల్ని చెప్పినట్లుగా అమలు అయ్యేలా చేయగలిగితే అద్భుతాల్ని క్రియేట్ చేయటం చాలాతేలిక. పార్టీ వ్యవస్థకు సంబంధించి తాజాగా ఆయనో కొత్త కాన్సెప్టును తెర మీదకు తీసుకొచ్చారు. ఇప్పటివరకు పార్టీ తీరుకు భిన్నంగా కొత్త కాన్సెప్టును తెర మీదకు తీసుకొచ్చారు. దీన్ని "కేఎస్ఎస్"గా పేర్కొంటున్నారు. ఇంతకూ దీని అర్థం ఏమంటే.. కుటుంబ సాధికార సారథులు. తెలుగుదేశం పార్టీలో తాను మొదలు కొని ప్రతి ఒక్కరూ కేఎస్ఎస్ సభ్యులుగానే ఉండాలన్నారు. క్లస్టర్.. యూనిట్.. బూత్ (క్యూబ్) కమిటీల్లో ఏదో ఒక ధానికి కన్వీనర్ గా ఉండాలన్న చంద్రబాబు ఈ కేఎస్ఎస్ గురించి మరింత ఆసక్తికర సమాచారాన్ని చెప్పుకొచ్చారు. ఆయన మాటల్లోనే చూస్తే.. "నేను నా నియోజకవర్గంలో ఒక కేఎస్ఎస్ సభ్యుడిగా ఉండి పార్టీకి మెజార్టీ సాధిస్తేనే ఎన్నికల్లో పోటీకి అర్హుడిని. పురుషులతో పాటు మహిళలు సమానంగా నాయకత్వం పెరగాలి. కేఎస్ఎస్ లుగా వారికి కేటాయించిన 60 మంది బాగోగులను పట్టించుకోవాలి. వారంతా పార్టీ కోసం పని చేసేలా చేయాలి. అప్పుడు మాత్రమే అసెంబ్లీ.. లోకసభ స్థానాల్లో పోటీ చేసేందుకు.. పార్టీ టికెట్లను సొంతం చేసుకోవటానికి అర్హత సాధిస్తారు" అని చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవరూ తనను టికెట్లు అడగొద్దన్న చంద్రబాబు.. ప్రజలు ఎవరిని ఆమోదిస్తారో? కార్యకర్తవరికి లు ఎటికెట్ ఇవ్వాలని చెబుతారో.. వారిని మాత్రమే ఎంపిక చేస్తాం. తానీ విషయాన్ని ఎన్నికల ముందు చెప్పానని.. దాన్నే తూచా తప్పకుండా పాటిస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు కూడా ప్రతి ఆర్నెల్లకు ఒకసారి మంత్రులు.. ఎంపీలు.. ఎమ్మెల్యేల పని తీరుపై నివేదికలు తెప్పిస్తున్నట్లుగా పేర్కొన్నారు. అవసరమైతే వారు తమ పని తీరును మార్చుకోవాల్సిందేనని పేర్కొన్నారు. ఈ కొత్త కేఎస్ఎస్ విధానం చంద్రబాబు మాటల్లో విన్నప్పుడు బాగానే ఉన్నా.. అమలు ఎలా ఉంటుందన్నది ఇప్పుడు ప్రశ్న. దీనికి కాలమే సరైన సమాధానం చెబుతుందని చెప్పాలి.

## సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా..!

మొదటి పేజి తరువాయి

హరీశ్‌రావు లేఖ సారాంశం..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి రైతులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడం జరిగింది. సమయానికి రైతుబంధుతో పాటు సబ్సిడీలు అందజేసి నూనె గింజల పంటలను సాగు చేసేలా ప్రోత్సాహం కల్పించాము. సాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాము. నాటి ప్రణాళికా బద్ధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున నూనె పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పొద్దుతిరుగుడు(సన్ ఫ్లవర్) పంట కోతకు వచ్చింది. సన్ ఫ్లవర్ గింజలను విక్రయించడానికి ఇప్పటిదాకా రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉంది. దీనివల్ల రైతులు రూ. 5,500 నుండి రూ. 6000 వరకు దళారులకు క్వింటాల్ చొప్పున విక్రయిస్తున్న పరిస్థితి దాపురించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాఫెడ్ ద్వారా సన్ ఫ్లవర్ నూనె గింజలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేశాము. ఈసారి కూడా రూ. 7280 మద్దతు ధరను నాఫెడ్ ప్రకటించింది. కానీ ఇప్పటిదాకా కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దళారులకు విక్రయించడం వల్ల క్వింటాల్‌కు రూ. 1000 నుండి రూ. 2000 వరకు నష్టాన్ని చవిచూడాల్సిన దుస్థితి రైతులకు కలిగింది. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన నేను డిమాండ్ చేస్తున్నాను. మీ అలసత్వం కారణంగా తెలంగాణ వ్యవసాయం తిరోగమన దిశలో పయనిస్తున్నది. నూనె పంటలు వేయాలంటేనే రైతులు ఆందోళన చెందే పరిస్థితులను మీరు కల్పిస్తున్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరవండి.. క్షేత్రస్థాయిలో సన్‌ఫ్లవర్ గింజలు పండించిన రైతుల కష్టాలను తొంగి చూడండి. రేపటి నుండే రాష్ట్రమంతటా సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా ఆదేశించండి. ఎన్నికల కోడ్‌తో రైతుల కష్టాలకు ముడి పెట్టకుండా ఒక ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.

## ఏపీలో 7 ఎయిర్ పోర్టులు.. తెలంగాణాలో మాముగనూరు రెండోది..

హైదరాబాద్ : తెలంగాణలో హైదరాబాద్ లో మాత్రమే విమానాశ్రయం ఉందని.. మాముగనూర రెండోవది అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కవాడిగూడలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరం వరంగల్.. చరిత్రాత్మక నగరం ఓరుగల్లులో విమానాశ్రయం కావాలనే డిమాండ్ ఉంది.. అందుకే కేంద్రం మామునూరులో బ్రౌన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మించాలని నిర్ణయం తీసుకుంది.. గత ముఖ్యమంత్రి కేసీఆర్ తో కూడా గత కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా వచ్చి చర్చించారు.. దక్షిణ ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయం మమునూరు ఎయిర్ పోర్ట్.. స్వాతంత్రం రాకముందు ఈ విమానాశ్రయం ఎంతో ఉపయోగపడింది.. కాకతీయుల చరిత్ర కలిగిన వరంగల్ లో నిర్మించడం హర్షణీయం.." అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఏపీలో 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయని.. తెలంగాణలో మామునూరు రెండో ఎయిర్ పోర్ట్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. "ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో కట్టడాలు ఉన్నా రామప్పకు యునెస్కో గుర్తింపు లభించింది.. అయితే ఎయిర్ పోర్ట్ లేక ఆలస్యమైంది.. ఈ కాంపిటీషన్ లో ఎయిర్ పోర్ట్ లేనప్పుడు గుర్తింపు ఎందుకని ప్రశ్నించారు.. ప్రధాని మోడీ కలగజేసుకుని ఎయిర్ పోర్ట్ నిర్మిస్తామని హామీ ఇచ్చి యునెస్కో గుర్తింపు తెచ్చారు.. ఇప్పుడు ఎయిర్ పోర్ట్ కూడా వచ్చింది.." అని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

## మంత్రి పదవిపై గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి : టీడీపీలో తానే అందరికంటే సీనియర్ అని, మంత్రి పదవి దక్కనందుకు తనకేమీ బాధలేదని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజకీయపరంగా చూస్తే చంద్రబాబు తనకంటే సీనియర్ కావొచ్చేమో కానీ, టీడీపీలో మాత్రం చంద్రబాబు కంటే తానే సీనియర్ అని వెల్లడించారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రారంభమైంది 1982లో అని, అప్పటినుంచి తాను పార్టీలో ఉన్నానని వివరించారు. పదవి ఇచ్చినా, ఇవ్వకపోయినా పార్టీ కోసం నిలబడ్డానని గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు.

"మొన్నటి ఎన్నికల తర్వాత మంత్రి పదవి ఇస్తారేమోనని ఆశించాను... కానీ ఇవ్వలేదు. వివిధ సమీకరణాలో, ఇంకేమైనా సామాజిక కారణాలో... నాకనవసరం. అంతమాత్రాన అసంతృప్తి చెందాల్సిన పనిలేదు. నా పని నేను చేసుకుంటూ పోతాను. నేను మొదటి నుంచి ఎన్టీఆర్ భక్తుడ్ని. రామారావు గారి కోసం ఆఖరుదాకా ఉన్నాను... ఉంటాను కూడా. 1996లో రామారావు గారి కోసం పోరాటం చేశాను. ఆ తర్వాత చంద్రబాబు పిలుపు మేరకు మళ్లీ టీడీపీలోకి వచ్చాను. అప్పటి నుంచి పార్టీలో బీఫారాలు ఇస్తున్నారు... గెలుస్తున్నాను... అలా జరిగిపోతూ ఉంది" అంటూ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వివరించారు. రామారావుకు విధేయుడ్ని, చంద్రబాబుకు వ్యతిరేకిని అనే ముద్రతో మంత్రి పదవి ఇవ్వడంలేదు అనే వాదనలో నిజం లేదు అని స్పష్టం చేశారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఇప్పటివరకు ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తొలిసారిగా 1983లో గెలిచారు. మొత్తం 11 సార్లు పోటీ చేసిన ఆయన నాలుగు పర్యాయాలు మాత్రం ఓటమి చవిచూశారు.

## కేసీఆర్ పాలమూరు ద్రోహి: సీఎం రేవంత్రెడ్డి

మొదటి పేజి తరువాయి

బాధ్యత మహిళలకే ఇవ్వడం నిజం కాదా అన్నారు. 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళు ఆడబిడ్డల పేరుతో ఇచ్చి, ఇంటికి యాజమానులను చేశామని అన్నారు. కేసీఆర్ కుటుంబంలో అందరికీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల పదవులు ఇచ్చుకున్నారు గాని ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వలేదని అన్నారు. పాలనలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ రాజ్యానిది, మీ తమ్ముడు రేవంత్ పాలనది అన్నారు. కేసీఆర్ పాలమూరు ద్రోహి కచ్చితంగా కేసీఆర్ అని సీఎం రేవంత్రెడ్డి పడ్డారు. కృష్ణానది జలాలు ఏపీ కొల్లగొడుతుంది అంటే దానికి కారణం కేసీఆర్ అని, పాలమూరు ప్రాజెక్ట్ ఎందుకు పూర్తి చేయలేదని, ఆర్డీఎస్ ప్రాజెక్ట్ ఎందుకు ఎండిపోయిందో కేసీఆర్ సమాధానం చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ళు %యూదీజ% పనులు చేయకపోవడం వల్లే 8 మంది ప్రాణాలు పోయాయి, ఈ పాపం కేసీఆర్ ది కాదా అని నిలదీశారు. పదేళ్ళు రాష్ట్రాన్ని దోచుకున్నారని, తాము అధికారంలోకి వచ్చిన ఒక్క ఏడాదిలోనే దిగిపోవాలని హుకుం జారీ చేస్తున్నారని.. పాలమూరు బిడ్డ సీఎం అయితే ఓర్వలేకపోతున్నారని, నల్లమల బిడ్డల పౌరుషం ఏంటో చూపిస్తామని, మాతో పెట్టుకుంటే వదిలి పెట్టబోమని బీఆర్ఎస్ నాయకులకు వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో ఏ మంచి పని జరిగినా కిషన్ రెడ్డి బీజేపీ ఖాతాలో వేసుకుంటున్నారని.. మరి మెట్రో ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం లేదని, మూసీ ప్రక్షాళనకు నిధులు ఎందుకు ఇవ్వలేదని, సాగు నీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఎందుకు జరపడం లేదని ఆయనని నిలదీశారు. తాము ఒక్క ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇస్తే, మోడీ ఇస్తానన్న 2 కోట్ల ఉద్యోగాలు ఏవని ప్రశ్నించారు. కేంద్రానికి ఎన్నో వినతులు ఇస్తున్నామని, ఒక్క వినతి మీద కూడా కేంద్ర మంత్రుల వద్ద ప్రస్తావించడం లేదు ఎందుకని ప్రశ్నించారు. నిజంగా తెలంగాణ మీద ప్రేమ ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరూ కలిసి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, అనుమతులు వచ్చేలా చేయాలని సవాల్ విసిరారు. కేంద్రం ఈడీ పేరుతో బెదిరించడం తప్పా ఏదీ రాదని.. చావుకు తాము భయపడం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 03 - 03 - 2025

# మామునూరు ఎయిర్ పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ : కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



**బన్సీలాల్ పేట్, తెలంగాణ సేన న్యూస్ :** వరంగల్ లోని మామునూరులో నూతన విమానాశ్రయాన్ని నిర్మించేందుకు కేంద్రం గ్రీన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం స్థల సేకరణ చేసిన వెంటనే పలు ప్రారంభిస్తామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆదివారం ఆయన సీజీఓ టవర్స్ లోని పి.ఐ.బి. సెమినార్ హాల్లో కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలోని ముఖ్యమైన రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణలో ఇప్పటివరకు కేవలం ఒకే ఒక విమానాశ్రయం ఉన్నదని ఆయన అన్నారు. దీర్ఘకాలంగా ఉన్న ప్రజల డిమాండ్ దృష్టిలో పెట్టుకొని వరంగల్ సమీపంలోని మామునూరులో మరొక నూతన ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సంతోషకరమని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందే 696 ఎకరాలలో మామూనూర్లో విమానాశ్రయం ఉండేదని, 1981 వరకు అక్కడ విమాన సేవలు కొనసాగాయని ఆయన తెలిపారు. కేవలం 1800 మీటర్ల రన్ వే మాత్రమే ఉన్నదని అది కూడా శిథిలావస్థకు చేరిందని ఆయన చెప్పారు. సాధారణంగా ఎయిర్ పోర్ట్ కోసం 2800 మీటర్ల రన్ వే ఉండాలని నిబంధనలు ఉన్నాయని అందుకే రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో 280 ఎకరాల స్థలాన్ని సేకరించాలని కోరడం జరిగింది అన్నారు. ఇందుకోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్థల కొనుగోలు కోసం జీవో జారీ చేసిందని దీంతో నూతన ఏర్పాటుకు కేంద్రం అనుమతులు మంజూరు చేసిందని ఆయన చెప్పారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మామునూరులో టెర్మినల్ భవనాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్నామని ఆయన తెలిపారు. ఎయిర్ పోర్టు నిర్మాణం జరిగితే కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం మాత్రమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, ఉత్పత్తుల రంగానికి లాభం చేకూరుతుందని ఆయన అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని చెప్పారు. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన సమయంలో కేవలం 76 ఎయిర్ పోర్టు లు మాత్రమే ఉండేవని 'ఉడాన్ స్కీమ్' ద్వారా ప్రస్తుతం 159 ఎయిర్ పోర్టు ల నిర్మాణం జరిగిందని, ప్రపంచంలోనే అత్యధిక విమానాశ్రయాలు ఉన్న దేశంగా భారతదేశ ఖ్యాతి ఖండాంతరాలకు వ్యాపించిందని ఆయన అన్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా సరిపడే విమానాలు అందుబాటులో లేవని, అందుకే కేంద్రం మరో 1700 నూతన విమానాలను కొనుగోలు చేసేందుకు ఆర్డర్లను విడుదల చేసిందని ఆయన తెలిపారు. విమానాలను ఇతర దేశాల నుండి కొనుగోలు చేస్తున్నామని, భారతదేశంలోనే సొంతంగా విమానాలను విమానాలను, వాటి విభాగాలను తయారుచేసే పరిశ్రమలను నెలకొల్పాలని కేంద్రం యోచిస్తున్నదని ఆయన తెలిపారు. అత్యధిక జనాభా ఉన్న చిన్న చిన్న నగరాలు సైతం గ్రామం నూతన హెయిర్ పోర్ట్లను నిర్మిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం వద్ద, నిజామాబాద్ లోని జక్రాన్ పల్లి లో కూడా నూతన ఏర్పాట్లను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదన వచ్చాయని, విమానయాన శాఖ వాటి అనుకూలతపై సర్వే నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. 2008లో హైదరాబాదులోని శంషాబాద్ సమీపంలో జిఎంఆర్ సంస్థ ద్వారా అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు జరిగిందని, 150 కిలోమీటర్ల లోపు రాబోయే 25 ఏళ్ల వరకు ఎలాంటి విమానాశ్రయాలు ఏర్పాటు చేయకూడదని అప్పట్లో షరతులు విధించడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే ఇటీవల జిఎంఆర్ సంస్థ జనరల్ బాడీ మీటింగ్ లో చర్చించి వారి తరఫు నుండి క్లియరెన్స్ సర్టిఫికెట్ కూడా వచ్చిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పుట్టింది తెలంగాణలోనేనని, తాను ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్నందున తెలంగాణ రుణం తీర్చుకోవాల్సిన అదృష్టం దక్కిందని ఆయన అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనను రెండు తెలుగు రాష్ట్రాలను సమానంగా అభివృద్ధి చేయాలని చెప్పారని ఆయన తెలిపారు. ఆ రోజుల్లోనే శంషాబాద్ లో మరో నూతన ఎయిర్ పోర్టు నిర్మించాలని మొదట ప్రతిపాదించిన చంద్రబాబు నాయుడు దూర దృష్టిని అభినందించక తప్పదని ఆయన అన్నారు.కేంద్ర గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కూడా అప్పటి కేంద్ర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కలిసి వరంగల్ లో ఎయిర్ పోర్టు నిర్మించాలని పలు మార్లు కోరడం జరిగిందని అన్నారు. తెలంగాణలో అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయని, ఇక్కడ సంస్కృతి ఎంత గొప్పదని ఆయన అన్నారు. ముఖ్యంగా రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు కోసం జరిగిన ఓటింగ్‌లో మొదటిసారి ఓటమి గురయ్య మని, రామప్ప గుడికి దగ్గరలో ఎయిర్ పోర్ట్ లేకపోవడమే ఎందుకు కారణ మని తెలిసిందన్నారు. దాంతో అప్పట్లోనే త్వరలో తాము వరంగల్ లో నూతన ఎయిర్ పోర్ట్ నిర్మిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పలు దేశాలకు హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. హామీ లకు ఆయన ప్రస్తుతం మామునూరులో నూతన ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ద్వారా తెలంగాణకు తాను ఇచ్చిన మాటను నిలబెట్టు కున్నారని అన్నారు. వరంగల్ జిల్లా ప్రజల తరఫున మరియు తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తాము హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన కిషన్‌రెడ్డి.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

## పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు



**గోదావరిఖని, తెలంగాణ సేన న్యూస్ :** మధ్యభారతం, దండకారణ్యం, ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ జర్నలిస్టు, డిఫెన్స్ పోర్స్ నాయకులు రాజేశం అధ్యక్షతన ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మధ్యభారత దేశంలోని, దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను, ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత మారుస్తోందని ఆవేదన చెందారు. ఈ విషయాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని కోరారు.అడవుల్లో జీవిస్తున్న ఆదివాసీలను వెళ్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ఆదివాసీలను లేకుండా చేసి అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు, దీనిని ప్రజలు, బుద్ధిజీవులు, మేధావులు ప్రజా సంఘాల నాయకులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ భారత దేశ సంపద మొత్తం 500 మంది చేతుల్లో ఉందని, దేశ పాలకులు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ దేశ సంపదని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు అందరికీ వర్తింప చేయాలని, కనీస కనీస సదుపాయాలైన కూడు గుడ్డ విద్యా వైద్యం ఉపాధి మొదలైన సదుపాయాలు అందించాలని కోరారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజన్న మాట్లాడుతూ ఐదవ షెడ్యూలు ఆరవ షెడ్యూలు ప్రాంతాల్లో ఉన్న 1/70 యాక్టు ను పకడ్బందీగా అమలు చేస్తూ ఆదివాసులకు రక్షణ కల్పించాలని అన్నారు, అటవీ సంపదను కాపాడుతున్న ఆదివాసులపై దాడులు ఆపి అక్కడ నెలకొల్పిన పోలీస్ క్యాంపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ మన దేశం 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లో బంధీ అయ్యి నిరంకుశత్వంతో నియంతృత్వంతో బానిసత్వంతో మగ్గిపోతుంటే, ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు వారి ప్రాణాలను త్యాగం చేసి దేశానికి స్వసంత్రం సిద్ధిస్తే, దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృతంతో బ్రతకాలని అందరికీ సమాన హక్కులు వర్తించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని సార్వసత్తాక సార్వభౌమ సామ్యవాద ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర రాజ్యాంగంగా రూపొందినప్పటికీ ఈ దేశ పాలకులు 78 సంవత్సరాల స్వతంత్ర దేశంలో పెట్టుబడిదారులకు దళారులకు కొమ్ముకాస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్నారని ఆవేదన చెందారు. బుద్ధి జీవులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు విద్యార్థులు యువకులు కార్మికులు కర్షకులు రైతులు మహిళలు అందరూ ఏకమై ఐక్య పోరాటాలతో రాజ్యాంగ రక్షణకు ముందుకు సాగాలనివి కోరారు. మధ్య భారతంలోనీ చత్తీస్గఢ్ దండకారణ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ కగార్ లో మావోయిస్టుల నెపంతో చంపేసిన ఆదివాసి కుటుంబాలకు రెండు కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ విషయంపై సిట్టింగ్ జడ్జిని నియమించి న్యాయ విచారణ జరిపించాలని రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక ద్వారా డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు నారా వినోద్, బొడ్డుపల్లి రవి, లక్ష్మణ్, ప్రజాకవి, సామాజిక కార్యకర్త, ఏలేశ్వరం వెంకటేశ్, రైతు కూలీ సంఘం వెలుతురు సదానందం, జి రాములు, పార్వతక్క, సమతా సైనిక నాయకులు చీమల ఆనంద్, కమ్మగిరి శ్రీకాంత్, ఆదివాసి సంఘం నాయకులు సోయం జనార్ధన్, నేతకాని సంఘం నాయకులు కామెర ప్రకాష్, కుమ్మరి మల్లేష్, మేర సంఘం నాయకులు గూడూరి లవన్ కుమార్, బీసీ ఆజాద్ సంఘం నాయకులు శ్రావణ్ , సింగరేణి కార్మికులు అక్కపెల్లి మహేందర్, రైతు సంఘం నాయకులు గొట్టే లింగన్న, నరేష్, పెల్లి మల్లన్న, స్వామి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ వరంగల్ :** వరంగల్ మామునూరు విమానాశ్రయం కేరళ కొచ్చి విమానాశ్రయం తరహాలో ఉండాలని, ప్రతి నిత్యం రాకపోకలతో విమానాశ్రయంలో కార్యకలాపాలు జరిగేలా డిజైన్ రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వరంగల్ నగరానికి విమానాశ్రయం ఎక అసెట్ గా ప్రతిష్టాత్మకంగా నిర్మాణం ఉండాలని చెప్పారు.వరంగల్ మామునూరు విమానాశ్రయానికి సంబంధించిన పనులన్నీ వేగంగా జరగాలని అధికారులను ఆదేశించారు. విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణ, పెండింగ్ అంశాల వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైన తొందరగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి డిజైనింగ్ కు పంపించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ప్రతి నెల తనకు ప్రగతి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.మామునూరు విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా కృషి చేసిన ముఖ్యమంత్రి గారికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , కొండా సురేఖ , ధనసరి అనసూయ సీతక్క , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంపీలు కావ్య గారు, చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి ,రేవూరి ప్రకాష్ రెడ్డి , నాగరాజు . వరంగల్ మేయర్ గుండు సుధారాణి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కవిత మాటలు చుస్తే సభ్య సమాజం నవ్వుకుంటుంది

## బోయలపల్లి రేఖా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు



**జాజిరెడ్డి గూడెం,తెలంగాణ సేన :** కల్వకుంట్ల కుటుంబం అంటే కట్టుబాట్లు కుటుంబం ఎప్పుడు కూడా లైన్ దాటలేదని కవితమ్మ మాట్లాడడం చుస్తే సభ్య సమాజం నవ్వుకుట్టుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు బోయలపల్లి రేఖా అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం రేఖా మాట్లాడుతూ ఈ ఫార్ములా రేస్ లో కేటీఆర్ లైన్ దాటి ప్రజాధనం కొల్లగోడితే,ఏసీబీ కేటీఆర్ మీద కేసు బుక్ చేసిందన్నారు.కవిత ఏకంగా తెలంగాణ రాష్ట్ర లైన్ దాటి ఢిల్లీలో లిక్కర్ దందా చేసి తీహార్ జైల్లో మూడు నెలల పాటు ఉన్న సంగతి మర్చిపోయారని ఎద్దేవా చేశారు.కవిత వల్ల అక్కడ ప్రభుత్వాలే కూలిపోయాయని ఆరోపించారు. కెసిఆర్ లైన్ దాటి ఆ నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు చేత అలాగే మాజీ డిఎస్పి ప్రణీత్ రావు చేత ఇతర పార్టీల నాయకుల ఫోన్ టాపింగ్ చేసి గెలవాలని చూడలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ లైన్ దాటి నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొన్నది వాస్తవం కాదా అన్నారు. లైన్ దాటి కల్వకుంట్ల కన్నారావు భూకబ్జా చేసి జైలు పాలయ్యాడని,నాడు తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులని ఉసిగొల్పిన కెసిఆర్ లైన్ దాటకుండా ఇంట్లో ఉండి పాపం ఎంతోమంది ఉద్యమకారుల చావుకు కారణమయ్యాడని ఆరోపించారు.. లైన్ దాటి ఆంధ్రకు తెలంగాణ నీళ్లు ఇచ్చింది వాస్తవం కాదా కవిత సమాధానం చెప్పాలన్నారు. హరీష్ రావు లైన్ దాటి మిగతా ప్రాజెక్టులను వదిలిపెట్టి నాణ్యత లేని కమిషన్ల కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది వాస్తవం కాదా ? కల్వకుంట్ల కుటుంబం మొత్తం లైన్ దాటి 9 సంవత్సరాలు తెలంగాణ ప్రజల్ని మోసం చేసి లక్షల కోట్లు కొల్లగొట్టుకొని అక్రమంగా సంపాదించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

# నారీ శక్తి అవార్డ్ 2025 అందుకున్న సైకాలజిస్ట్ జ్యోతి రాజా



**తెలంగాణ సేన :** లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ 2025 మార్చి 2న సికింద్రాబాద్‌లోని ఆర్.పి.రోడ్డులోని గుజరాతీ స్కూల్‌లో మహిళా శక్తి మహా కుంభ్ మరియు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించింది.ఈ సందర్భంగా ప్రముఖ మహిళా సామాజిక కార్యకర్తలను, , గోమాత సేవకులను సన్మానించారు. శ్రీమతి కాజల్ హిందుస్తానీ, శ్రీమతి శిల్పా దేశ్‌ముఖ్, చైర్మన్ జమాత్ పటేల్, రిదేశ్ జాగీర్దార్, రంజానా షా మరియు సంజీభాయ్ పటేల్‌తో సహా ప్రముఖ అతిధుల చేతుల మీదుగా ఆమెకు నారీ శక్తి అవార్డ్ 2025 అందజేశారు.ఈ ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో విశిష్ట అతిథులు సైకాలజిస్ట్ జ్యోతి రాజా చేస్తున్న సేవలను కొనియాడారు శ్రీ దీప్తి కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటుచేసి వేలాది మంది విద్యార్థులకు, యువతకు అనేక వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహించి, టీవీ ప్రసార మాధ్య మాల ద్వారా కౌన్సిలింగ్ ఇస్తూ వారికి సరైన దిశా నిర్దేశం చేస్తున్న జ్యోతి రాజా సేవలను సమాజానికి ఎంతో ముఖ్యమని అతిథులు వ్యక్తపరిచారు .ఈ పురస్కారం తనపై మరింత బాధ్యత పెంచిందని, మరిన్ని సేవా కార్యక్రమాల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేందుకు, ప్రోత్సాహం ఇస్తుందని అవార్డు గ్రహీత జ్యోతి రాజా పేర్కొన్నారు.

# 25 ఏళ్ల తర్వాత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

## తెరిచిన 163 జాతీయ ప్రధాన రహదారి, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ



**ములుగు జిల్లా ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్ :** ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ ముందు నుంచి 25 ఏళ్ల తర్వాత రోడ్డు మార్గానికి మోక్షం కలిగింది.ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ సూచనల మేరకు అన్ని విధాలుగా పటిష్ట భద్రత చర్యలు తీసుకోనీ 163 జాతియ రహదారినీ శనివారం ఉదయం ఏటూరు నాగారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ లు రోడ్డు మార్గం గేట్లు ఎత్తివేసి తెరవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ గత 2001లో నక్సల్స్ పోలీస్ స్టేషన్ పై దాడి చేసి ఐదుగురిని హతమార్చారు. అప్పుడు ప్రధాన రోడ్డు పోలీస్ స్టేషన్ ముందు నుంచి ఉండటంతో మందుపాతర్లను ట్రాక్టర్లలో అమర్చి పేల్చివేశారు. అప్పటి ఎస్సై, ప్రస్తుత ఏసీపీ కిరణ్ కుమార్ ఎదురుదాడి చేసి వీరోచితంగా పోరాడారు.నాటి నుండి నేటి వరకు భద్రత చర్యలలో భాగంగా రోడ్డు మార్గం గేట్లు మూసివేసి దారి మరలించడం జరిగింది.కాగా, ప్రస్తుతం ఈ రోడ్డు మార్గం 25 ఏండ్ల తరువాత తిరిగి ప్రజలు వాహనదారుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందీ లేకుండా అభివృద్ధి లో భాగంగా తిరిగి నేడు ఇట్టి 163 జాతీయ రహదారిపై గేట్లుఎత్తివేసి ప్రారంభం చేయడం జరిగింది. జాతీయ రహదారిపై మూసివేసిన గేట్లు ఎత్తివేయడం తొ ప్రజలు వాహనదారులు. పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెరాస తెలంగాణ రక్షణ సమితి పార్టీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి చేరికలు

## టిఆర్ఎస్ ( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ




**కరీంనగర్, తెలంగాణ సేన న్యూస్ :** ఉద్యమాల ఖిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రముఖ వ్యక్తులు టిఆర్ఎస్ (డి )పార్టీలో చేరడం జరిగింది.2001 నుండి కేసీఆర్ తో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి అనుబంధము కలిగి వారితో పని చేసిన అపార రాజకీయ అనుభవం కలిగిన ప్రముఖ వ్యక్తులు టిఆర్ఎస్( డి )పార్టీలో చేరడం సంతోషాన్ని ఆనందాన్ని కలిగించిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.కరీంనగర్ నుండి టిఆర్ఎస్ (డి) ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నామని, భవిష్యత్తులో టిఆర్ఎస్( డి) పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తుందని, ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తుందని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతుందని, ప్రతిపక్షాల నిర్లక్ష్య ధోరణిని కూడా ఎత్తు చూపుతుందని ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా టిఆర్ఎస్( డి) పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి పార్టీలో చేరిన వ్యక్తులకు ప్రముఖ స్థానం కల్పిస్తామని, తెలియజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని టిఆర్ఎస్ (డి)రాష్ట్ర పార్టీ అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.టిఆర్ఎస్ (డి) పార్టీలో చేరిన వారిలో తోడేటి శంకర్ గౌడ్ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జిగా నియమించబడిన్నారు.డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు గారిని టిఆర్ఎస్( డి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మరియు ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించబడినారు.ఈదునూరి నర్సింగ్ టిఆర్ఎస్ (డి )రాష్ట్ర జనరల్ సెక్రటరీగా మరియు విద్యార్థి విభాగం జిల్లా ఇన్చార్జిగా నియమించబడినారు.కనుకుంట్ల రమేష్ టిఆర్ఎస్ (డి) పెద్దపల్లి జిల్లా ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమించబడినారు.మామిడిపల్లి శ్రీను టిఆర్ఎస్ (డి) పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించబడినారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎక్స్ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లి రవి,కోమల దంపతుల పుత్రుడు శ్రీకాంత్ - సరిత వివాహ వేదికకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన క్లినిక్‌ను ప్రారంభోత్సవం చేసిన కుంజ కుసుమాంజలి సూర్య



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహదేవ్ పాలి క్లినిక్ (పిల్లలు జనరల్ ) డాక్టర్ ఈక బిందు ఎంబిబిఎస్ ఎండి పీడియాట్రిక్ డా. ఇక మహేష్ ఎంబిబిఎస్ ఎండి పీడియాట్రిక్ డాక్టర్ అల్లం చక్రధర్ ఎంబిబిఎస్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కుంజ కుసుమాంజలి సూర్య. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గంగాదేవి విగ్రహ ప్రతిష్టాపన


## పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుంజ కుసుమాంజలి



**కొత్తగూడ తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్ర మంత్రులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కొత్తగూడ మండలం పొగుళ్లపల్లిలో గంగాదేవి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుంజ కుసుమాంజలి సూర్య ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, లావణ్య వెంకన్న, రూప్ సింగ్, కర్ర జనార్ధన్ రెడ్డి, కాడోయిన జంపయ్య.హాలవాత్ సాలుకి సురేష్, కాట్కతోజు ఉపేంద్ర చారి , ప్రశాంత్ యాదవ్, ఈర్ప రాజేశ్వర్ , ప్రశాంత్ రెడ్డి, చొప్పరి కుమార్, వెలుదండి వేణు , గుంటుక శ్రీను , ఐలయ్య , దేగాల భద్రయ్య, బొజ్జ నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

# తక్కలపల్లి వారి పెళ్లి సందడిలో కుంజ కుసుమాంజలి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కుంజ కుసుమాంజలి సూర్య.



**నర్సంపేట డివిజన్ ప్రతినిధి తెలంగాణ సేన :** నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు మాజీ ఎంపీపీ వారి గారాల కూతురు సాయి రసజ్ఞ వెడ్స్ అఖిల్ తో జరిగిన మూడుముళ్ల అనురాగ బంధంలో ఒకటైన శుభవేళ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆశీస్సులతో... నూతన వధూవరులను ఆశీర్వదించిన కుంజ కుసుమాంజలి సూర్య. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, వెలుదంటి వేణు హలవత్ సాలూకి సురేష్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కుసుమాంజలి సూర్య



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని రాంపూర్ కు చెందిన పులుసుం జయమ్మ సాంబయ్య దంపతులకు చెందిన ప్రథమ పుత్రుడు పులుసం మధుకర్ తో.. కీర్తిశేషులు ఈక ఎల్లయ్య - లక్ష్మి లకు చెందిన ద్వితీయ పుత్రిక ఈక సౌజన్య జరిగిన మూడు ముళ్ళ అనురాగ బంధం వేడుకలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆశీస్సులతో.. నూతన వధూవరులను ఆశీర్వదించిన కుసుమాంజలి సూర్య.

# ప్రధాన మంత్రి భారతీయ జన ఔషది కేంద్రం అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**తెలంగాణ సేన :** జన ఔషది దివాస్ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సంగాపూర్ రోడ్డులో గల ప్రధాన మంత్రి భారతీయ జన ఔషది కేంద్రం ప్రొప్రైటర్ కేతోజి భావన రమణా చారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఆకుల నరేశ్ బాబు సుమారు యాభై మంది ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని, ప్రజలకు సేవ చేయడం జీవితానికి ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రజలకు అతితక్కువ ధరలకే నాణ్యమైన మందులు అందించాలనే సంకల్పంతో, ఉన్నత లక్ష్యంతో జన ఔషది కేంద్రాల ఏర్పాటు చేసి ప్రజలకు తక్కువ ధరలకే నాణ్యమైన మందులు అందిస్తుంది అని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచితంగా మందులు పంపిణీ చేసిన జన ఔషది యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కేతోజి వినోద్, ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గోపాల్, మిందె వెంకటేష్, విజయ్ కుమార్, హరీష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా ముదిగంటి శ్రీకాంత్ రెడ్డి నియామకం



**బన్సీలాల్ పేట్, తెలంగాణ సేన :** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా సికింద్రాబాద్, న్యూ బోయిగూడకు చెందిన ముదిగంటి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు కమిషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం.డి.ముజాహిద్ ఆయనకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా తాను మానవ హక్కుల పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలను చేపట్టానని అన్నారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ నగర అధ్యక్షుడిగా ప్రస్తుతం కొనసాగుతున్నానని తెలిపారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా కూడా తాను పని చేస్తున్నానని చెప్పారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం అమలులో ఉన్న చట్టాల గురించి ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను తాను చేపట్టబోతున్నానని ఆయన తెలిపారు. అనేక బోగస్ కేసులలో పోలీసులు అమాయక ప్రజలను పోలీస్ స్టేషన్ లకు పిలిపించి వేధిస్తుంటారని, ప్రజలకు మానవ హక్కుల గురించి అవగాహన లేకపోవడం వల్ల వారు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. పేద ప్రజల తరఫున వారి హక్కుల పరిరక్షణ కోసం తాను కృషి చేస్తానని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ముకాహిద్ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ :** ఏటూరునాగారం మండలం లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం లోని శివరాత్రి అంగరంగ వైభవం గా జరిపించారు. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా మహాశివరాత్రి జాతరను నిర్వహించిన ఆలయ కమిటీ కి కృతజ్ఞతలు తెలిపిన మండల అధ్యక్షుడు చిటమట రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం అర్చన, అభిషేకం ద్వారా భక్తులు వేసిన కానుకలను ఆలయ కమిటీ లతో హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ హుండీ లెక్కిపు లో గుడికి వచ్చిన ఆదాయం రూ.ఒక లక్ష 35 వేల రూపాయల వచ్చాయన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి సంబంధించి ఉపయోగించిన ఖర్చులు పోను మిగిలిన కానుకలను శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల కోసం ఉపయోగించబడతాయాని తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్ మడుగూరి ప్రసాద్, కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు, పూజారులు, చైర్మన్ మరియు డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల తరువాత మళ్ళీ పెరిగిన బంగారం ధరలు

ఈరోజు తెలుగు రాష్ట్రాలలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే...



15 నవంబర్ 2024 తేదీ నాడు ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణలో 22, 24 క్యారెట్ల బంగారంతో పాటు వెండి ధరల వివరాలను మీకోసం కింద తెలియ చేయడం జరిగింది. ఒక గ్రాము 22 క్యారట్ల బంగారం ధర రూ. 6945 గాను, 8 గ్రాముల బంగారం ధర రూ. 55,560 గా ఉంది. అలాగే 10 గ్రాముల (తులం) బంగారం ధర రూ. 69,450 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ. 100 పెరిగింది. స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి ఇక 24 క్యారెట్ల బంగారం విషయానికి వస్తే, ఒక గ్రాము ధర రూ. 7576 గాను, 8 గ్రాముల ధర రూ. 60,608 గాను, అలాగే 10 గ్రాముల ధర రూ. 75,760 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 110 తగ్గింది. అలాగే వెండి విషయానికి వస్తే, ఒక గ్రాము వెండి ధర రూ. 89.50 గాను , అలాగే 8 గ్రాముల వెండి ధర రూ. 716 గాను, అదేవిధంగా 10 గ్రాముల వెండి ధర రూ. 895 గా ఉంది, ఇక నిన్నటి ధరతో పోల్చితే ఈ రోజు వెండి ధరలో ఎలాంటి మార్పు లేదు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, ఒక గ్రాము 22 క్యారట్ల బంగారం ధర రూ. 6945 గాను, 8 గ్రాముల బంగారం ధర రూ. 55,560 గా ఉంది. అలాగే 10 గ్రాముల (తులం) బంగారం ధర రూ. 69,450 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ. 100 పెరిగింది. ఇక 24 క్యారెట్ల బంగారం విషయానికి వస్తే, ఒక గ్రాము ధర రూ. 7576 గాను, 8 గ్రాముల ధర రూ. 60,608 గాను, అలాగే 10 గ్రాముల ధర రూ. 75,760 గా ఉంది, ఇక నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 110 తగ్గింది. తగ్గినట్లే తగ్గి మళ్ళీ పెరిగిన బంగారం ధరలు.. ఈరోజు హైదరాబాద్ లో తులం బంగారం ధర ఎంత ఉందంటే. పండగ రోజు కూడా భారీగా పెరిగిన బంగారం ధరలు.. ఏపీ, తెలంగాణలలో ఈరోజు ధరలు ఎలా ఉన్నాయంటే. గోల్డ్ లవర్స్ కి గుడ్ న్యూస్.. స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధరలు..ఈరోజు తులం బంగారం రేటు ఎలా ఉందంటే. అలాగే వెండి విషయానికి వస్తే, ఒక గ్రాము వెండి ధర (%ాఅశ్రీజవతీ ౖాతీఅఎవ ఎశీఱఎ%) రూ. 89.50 గాను , అలాగే 8 గ్రాముల వెండి ధర రూ. 716 గాను, అదేవిధంగా 10 గ్రాముల వెండి ధర రూ. 895 గా ఉంది, ఇక నిన్నటి ధరతో పోల్చితే ఈ రోజు వెండి ధరలో ఎలాంటి మార్పు లేదు.

## నిరాశ్రయులు, సంచార జాతులకు దుస్తులు ఔషధాలు పంపిణి




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్** : భాగ్య నగరంలో రోడ్ల పక్కన ఫుట్పాతుల్లే జీవనాధారంగా దయనీయ స్థితులలో జీవనం సాగిస్తున్న అనాథలు, నిరుపేదలు, సంచార జాతుల వారికి దుస్తులు అందించి బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేశాము, అలానే వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారిని గుర్తించి ఔషధాలను అందించాము. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి రథోత్సవం



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టపూర్ గ్రామంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి స్వామి రథోత్సవం శివనామ స్మరణతో భజన పాటలతో గ్రామంలోని పురవీధుల చుట్టూ శోభాయాత్ర నిర్వహించి అనంతరం దేవాలయం వరకు కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఉమమహేశ్వర స్వామి ఊరేగింపు ప్రతిమలకు గ్రామ ప్రజలు ఇంటికో రాగి బిందెల నీళ్లతో గంగ స్థానం చేయించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు గుండం పట్ల వెంకట నరసింహ శర్మ మాట్లాడుతూ సుమారు కాకతీయుల కాలంలో మన ఆలయాన్ని భక్తులతో నిర్మింప చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. జరగబోయేటటువంటి సేవా కార్యక్రమాలు స్వామి వారి సేవలకు ఎలాంటి లోటు పాట్లు రాకుండా అప్పటి రాజుల కాలం నుండి జాగిరిదారులు, గ్రామ పెద్దలు ఏర్పాటు చేసినటువంటి స్వామివారికి సేవా కైంకర్యాల కోసం భూమిని ఇప్పించడం జరిగిందన్నారు. సుమారు మూడు ఎకరాల పైగా భూమి కొండపోచమ్మ ప్రాజెక్టులో పోయిందని దానికి పరిహారం ఇంతవరకు ఇవ్వలేదని, అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆలయ భూమి పరిహారం అందజేస్తే శిథిలావస్థలో ఉన్న ఆలయం పునర్ నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందని వారు కోరారు. వచ్చేటటువంటి కాకతీయుల కాలం నాటి నుండి ప్రతి ఏటా స్వామి వారి పంచాయినిక బ్రహ్మోత్సవాలు ఐదు రోజులగా అంగరంగ వైభవంగా దిగ్విజయంతో జరుపుకుంటున్నామన్నారు. శివరాత్రి పర్వదినం మొదలుకొని గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ బల్లి శ్రీనివాస్ ,గ్రామ పెద్దలు, ఒక చక్కటి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని స్వామివారి సేవా కార్యక్రమాలు చేసుకోవాలనేది నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బల్లి శ్రీనివాస్,వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ ,ఆలయ కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, దుద్దెడ నర్సింలు, కుమ్మరి లక్ష్మణ్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తవ్వకాలల్లో బయట పడిన కాళికమాత అమ్మవారు




**తెలంగాణ సేన :** యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, జనగాం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెగూడెం దగ్గర లో ఉన్నా, వ్యవసాయ భూమిలో కకాళికమాత అమ్మ వారు బయటికి రావడం గొప్ప వరమని అక్కడ ఉన్న రైతులు అన్నారు.సుమారు 10 ఫీట్ల లోతులో తవ్వడం జరిగిందని అక్కడున్న రైతు తెలియజేయడం జరిగింది. ఆ తవ్వకాలలో కాళికమాత రూపంతో ఉన్న అమ్మవారు దర్శనం ఇవ్వడం విశేషంగా మారింది. వెంటనే అక్కడ ఉన్నటువంటి గుడిలో ప్రతిష్ట చేసి పూజలు నిర్వహించారు.అమ్మవారు దీవెనలు గ్రామ ప్రజలకు అందరికీ ఉండాలని భక్తులు కోరారు.

# కంపెనీ చరిత్రలోనే భారీ డివిడెండ్ దీంతో ఒక్క రోజే ఏకంగా 20 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ టచ్ చేసిన షేర్ ధర









### స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి

స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన స్పెషాలిటీ కెమికల్స్ సెక్టార్ స్టాక్ అయిన మల్టీబేస్ ఇండియా లిమిటెడ్ తమ వాటాదారులకు గుడ్ న్యూస్ ని ప్రకటించింది. 2025 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ తో ముగిసిన రెండవ త్రైమాసికానికి గాను ఒక్కో ఈక్విటీ షేరుకి రూ. 53 మధ్యంతర డివిడెంట్ ని కంపెనీ బోర్డు సిఫార్స్ చేసింది. అలాగే ఈ మధ్యంతర డివిడెంట్ కి సంబంధించి నవంబర్ 27, 2024 ని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించడం జరిగింది. ఈ డివిడెండ్ అనేది కంపెనీ చరిత్రలోనే అతిపెద్ద డివిడెండ్ గా నిలిచింది. కంపెనీ మధ్యంతర డివిడెండ్ ని ప్రకటించడంతో నిన్నటి ట్రేడింగ్ లో ఈ కంపెనీ షేర్ ధర ఏకంగా 20 శాతం లాభాపడి అప్పర్ సర్క్యూట్ ని టచ్ చేయడం జరిగింది. మరొకవైపు గత ఏడాది కాలంలో ఈ కంపెనీ తమ వాటాదారులకి 48 శాతం లాభాన్ని అందించడం జరిగింది. ఇక మల్టీబేస్ ఇండియా లిమిటెడ్ షేరుకి సంబంధించిన పూర్తి వివరాలను మీ కోసం కింద తెలియచేయడం జరిగింది.

**మధ్యంతర డివిడెండ్ :** కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసికానికి గాను రూ. 10 ఫేస్ వ్యాల్యూ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరుకి రూ. 53 మధ్యంతర డివిడెండ్ ను సిఫార్స్ చేయడం జరిగిందని, అలాగే ఈ డివిడెండ్ కి సంబంధించిన రికార్డు డేట్ ని నవంబర్ 27, 2024 గా డైరెక్టర్ల బోర్డు నిర్ణయించిందని కంపెనీ తెలిపింది. ఇక ఎవరైతే రికార్డు తేదీ నాటికి తమ డీమ్యాట్ అకౌంట్ లో కంపెనీకి చెందిన షేర్లను కలిగి ఉంటారో వారికి మాత్రమే ఈ మధ్యంతర డివిడెండ్ ని చెల్లించనున్నట్లు కంపెనీ తమ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ లో తెలిపింది. ఇక అర్హులైన వాటాదారులకు ఈ మధ్యంతర డివిడెండ్ ని డిసెంబర్ 12 లోగా చెల్లించనున్నట్లు కంపెనీ తెలిపింది.

**ఆర్థిక ఫలితాలు :** తాజాగా కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ తో ముగిసిన రెండవ త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. దీని ప్రకారం, రెండవ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 113.43 శాతం పెరిగి రూ. 4.29 కోట్లుగా నమోదు అయ్యింది. ఇక సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ సేల్స్ 13.28 శాతం పెరిగి రూ. 18.42 కోట్లుగా నమోదు చేయడం జరిగింది.

**షేర్ అవుట్ లుక్ :** చివరి ట్రేడింగ్ సెషన్ లో మల్టీబేస్ ఇండియా లిమిటెడ్ షేరు ధర 20 శాతం లాభపడి అప్పర్ సర్క్యూట్ ని టచ్ చేసి రూ. 328.30 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 337.45 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 215.15 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 12 శాతం లాభాన్ని, అలాగే గత నెల రోజుల్లో సుమారు 23 శాతం లాభాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో సుమారు 13 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో సుమారు 48 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాలలో సుమారు 161 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 414.31 కోట్లుగా ఉంది.

**కంపెనీ ప్రొఫైల్ :** మల్టీబేస్ ఇండియా లిమిటెడ్ అనేది 20 కంటే ఎక్కువ రకాల సిలికాన్ ఆధారిత ప్రొడక్ట్స్ తో పాటు థర్మోప్లాస్టిక్ ఎలాస్టోమర్లను ఉత్పత్తి చేసే కంపెనీ. ఈ కంపెనీని 1991 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం ఈ కంపెనీలో కేవలం 24 మంది ఉద్యోగులు మాత్రమే పని చేస్తున్నారు. ఈ కంపెనీ కేంద్ర పాలిత ప్రాంతం అయిన ధామన్ కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

# మీ ఇన్వెస్ట్మెంట్ ని దాదాపు డబుల్ చేసే ఐపీఓ వచ్చేస్తోంది

### ఇంకెందుకు ఆలస్యం వెంటనే డబ్బులు సిద్ధం చేసుకోండి..




ఐపీఓ (ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్) లలో ఇన్వెస్ట్ చేసి మంచి లిస్టింగ్ గెయిన్స్ పొందాలని భావించే స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల కోసం వచ్చే వారం నుంచి మరో కొత్త ఎస్ఎంఈ ఐపీఓ ఓపెన్ అవ్వనుంది. దేశంలో స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చెందిన డిఫెన్స్ ప్రొడక్ట్స్ ఇండస్ట్రీకి ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ సొల్యూషన్స్ ని అందించే కంపెనీ అయిన సీ2సీ అడ్వాన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ కి సంబంధించిన ఐపీఓ నవంబర్ 22, 2024 నుంచి సబ్ స్క్రిప్షన్ కోసం ఓపెన్ అవ్వనుంది. ఇక ఈ కొత్త ఐపీఓ నవంబర్ 22 నుంచి ఓపెన్ అయ్యి నవంబర్ 26 వరకు అందుబాటులో ఉండనుంది. స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి ఈ ఐపీఓ ద్వారా కంపెనీ మొత్తం రూ. 99.07 కోట్లని సమీకరించాలని భావిస్తుంది. ఐపీవో ప్రైస్ బ్యాండ్ ను ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 214 నుంచి రూ. 226 లుగా కంపెనీ నిర్ణయించింది. ఇక ఈ ఐపీఓలో పాల్గొనాలనుకునే పెట్టుబడిదారులు కనీసం 600 షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది, అనగా రూ. 1,35,600 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఈ కంపెనీ షేర్లు నవంబర్ 29 న ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీ అయిన ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో లిస్ట్ కానున్నాయి. ఈ ఐపీవో ద్వారా కంపెనీ ఫ్రెష్ ఇష్యూ కింద రూ. 10 ఫేస్ వ్యాల్యూ కలిగిన 43,83,600 ఈక్విటీ షేర్లను విక్రయించి రూ. 99.07 కోట్లని పొందాలని భావిస్తుంది. ఇక ఈ ఐపీఓ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రస్తుతం బెంగళూరులో ఉన్న ఎక్స్పీరియన్స్ సెంటర్ ని అప్ గ్రేడ్ చేయడంతో పాటు దుబాయ్ లో కొత్త ఎక్స్పీరియన్స్ సెంటర్ ని ఏర్పాటు చేయడం కోసం కావాల్సిన క్యాపిటల్ ఎక్స్పెండిచర్ కోసం, అలాగే దుబాయ్ తో పాటు బెంగళూరులో ఫిట్ అవుట్స్ ఏర్పాటు చేయడం కోసం, అదేవిధంగా బెంగళూరులో కొత్తగా ఏర్పాటు చేయనున్న ఎక్స్పీరియన్స్ సెంటర్ సెక్యూరిటీ డిపాజిట్ కోసం, ఇక వర్కింగ్ క్యాపిటల్ అవసరాల కోసం, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించనుంది. ఈ ఐపీఓకి లింక్ ఇన్ టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్టార్ గా వ్యవహరించనుండగా, మార్క్ కార్పొరేట్అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బీలైన్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఐపీఓ బుక్ రన్నింగ్ లీడ్ మ్యానేజర్స్ గా వ్యవహరించనునుంది. ఇక ఈ ఐపీఓలో రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం వాటాను, అలాగే క్యూఐబీలకు 50 శాతం వాటాను, అదేవిధంగా ఎన్ఐఐలకు 15 శాతం వాటాను కంపెనీ కేటాయించడం జరిగింది. త్వరలో అందుబాటులోకి డీసెంట్ లిస్టింగ్ గెయిన్స్ ని అందించే ఐపీఓ.. ఈరోజు గ్రే మార్కెట్ ప్రీమియం ఎంతంటే. వచ్చే వారం నుంచి ఓపెన్ అవ్వనున్న టెక్స్టైల్ ఐపీఓ.. దీని గ్రే మార్కెట్ ప్రీమియం ఎంతంటే. వచ్చే వారం నుంచి ఓపెన్ అవ్వనున్న ఎస్ఎంఈ ఐపీఓ.. ఈ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం ఎంతంటే. ఇక ఈ ఐపీఓకి సంబంధించిన డేట్స్ ను ఒకసారి పరిశీలిస్తే, నవంబర్ 27 న షేర్లు ఎలాట్మెంట్ జరగనుండగా, నవంబర్ 28 న ఎలాట్మెంట్ వచ్చిన వారి డీమ్యాట్ అకౌంట్ లో షేర్లను క్రెడిట్ చేస్తారు, ఇక నవంబర్ 29న షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ అయిన ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో లిస్ట్ అవ్వనున్నాయి. ఇక ఈ రోజు సీ2సీ అడ్వాన్స్ సిస్టమ్స్ లిమిటెడ్ ఐపీఓకి సంబంధించిన గ్రే మార్కెట్ ప్రీమియం (జీఎంపీ) రూ. 200 లుగా ఉంది. దీని అర్థం ఒకవేళ మీకు ఈ ఐపీఓ అలాట్మెంట్ లభించినట్లైతే, మీరు 90 శాతం లిస్టింగ్ గెయిన్స్ ని పొందే అవకాశం ఉంటుంది.


# లక్కీ ఛాన్స్ కొట్టేసిన ఈ కంపెనీ షేర్ హెూల్డర్స్


### కేవలం 4 ఏళ్లలో రూ. 1 లక్షని రూ. 33 లక్షలు చేసిన మల్టీబ్యాగర్ స్టాక్..



ఇంజనీరింగ్ సెక్టార్ కి చెందిన మిడ్ క్యాప్ కేటగిరి స్టాక్ అయిన పీటీసీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేరు గత 4 ఏళ్లలో ఏకంగా 3200 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించి మల్టీబ్యాగర్ స్టాక్ గా నిలిచింది. మిడ్ క్యాప్ కేటగిరికి చెందిన ఇంజనీరింగ్ సెక్టార్ స్టాక్ అయిన పీటీసీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేరు గత 4 సంవత్సరాలలో తమ షేర్ హెూల్డర్స్ కి భారీ లాభాలను అందించి వారిపై కనక వర్షం కురిపించింది. ఈ కంపెనీ షేర్లు గత 4 ఏళ్లలో ఏకంగా 3200 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించి మల్టీబ్యాగర్ స్టాక్ గా నిలిచింది. స్టాక్స్‌లో డబ్బులు సంపాదించడం ఎలానో త్వరగా నేర్చుకోండి! తక్కువ డబ్బులకే మా ఈ కోర్సులో చేరండి దీని అర్థం ఒకవేళ మీరు 4 ఏళ్ల క్రితం ఈ కంపెనీలో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉన్నట్లయితే, ఇప్పుడు దాని విలువ సుమారు రూ. 33 లక్షలుగా ఉండేది. సరిగ్గా 4 సంవత్సరాల క్రితం రూ. 373 లుగా ఉన్న ఈ కంపెనీ షేర్ ధర ఇప్పుడు రూ. 11095 వద్ద ట్రేడ్ అవుతుంది. కంపెనీ స్టాక్ అవుట్ లుక్ ను ఒకసారి పరిశీలిస్తే, ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో పీటీసీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేరు ధర 0.3 శాతం నష్టపోయి రూ. 11095.20 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 15,650 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 5064 గా ఉంది. గత వారం రోజులలో ఈ షేరు సుమారు 8 శాతం నష్టాన్ని, అలాగే గత నెల రోజులల్లో ఈ షేరు సుమారు 18 శాతం నష్టాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో ఈ షేరు సుమారు 50 శాతం లాభాన్ని, ఇక గత ఏడాది కాలంలో ఈ షేరు సుమారు 115 లాభాన్ని, అదే గత ఐదేళ్ల కాలంలో సుమారు 7079 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 16,530 కోట్లుగా ఉంది. కంపెనీ ప్రొఫైల్ విషయానికి వస్తే, పీటీసీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనేది ఏరో స్పేస్, డిఫెన్స్, ఇండస్ట్రియల్ తో సహా వివిధ విభాగాలలో క్రిటికల్, సూపర్ క్రిటికల్ ఆపరేషన్స్ కోసం హై ప్రెసిషన్ మెటల్ కంపోనెంట్స్ ని అందించే ప్రపంచంలోనే ప్రముఖ సప్లయర్ లలో ఒకటి. ఈ కంపెనీని 1963 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం ఈ కంపెనీ ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో కేంద్రంగా తమ వ్యాపార కార్యాకలాపాలను నిర్వహిస్తుంది. జూన్ 2024 నాటికి ఈ కంపెనీలో మొత్తం 519 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

## పునర్ నిర్మించిన సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ చాపెల్ నూతన ప్రార్థన మందిరం ప్రారంభించారు





**సనత్ నగర్, తెలంగాణ సేన, న్యూస్ మార్చి 2 :** సికింద్రాబాద్ న్యూ బోయి గూడలో పునర్ నిర్మించిన సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ చాపెల్ నూతన ప్రార్థన మందిరాన్ని హైదరాబాద్ ఆర్చ్ బిషప్ పూల ఆంతోని ప్రారంభించారు. ప్రేమ స్వరూపమైన ప్రజలకు దైవ కుమారుడైన ఆ యేసు ప్రభువు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. విశ్వాస పాత్రులైన ప్రజలు భక్తి మార్గంలో పయనించాలని, ప్రేమ, శాంతిని పంచుతూ ప్రభువు యేసు చూపిన మార్గాన్ని అనుసరించాలని ఆయన అన్నారు.బొక్కలగూడ ప్రాంతంలో చారిత్రాత్మకమైన ఈ ప్రార్థన మందిరాన్ని 1900 సంవత్సరంలో నిర్మించారని, ఆ తర్వాత 1993 లో కొన్ని మరమ్మతులు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.మాజీ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్సన్, ఫాదర్ ప్రతాప్, ఫాదర్ నరేష్, ఫాదర్ ఉదయ భాస్కర్ రెడ్డి, సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ చాపెల్ కమిటీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, జెర్మియా పెరీరా, రెనాల్డ్ రాచ్, జాన్ మార్టిన్ తో పాటు పెద్ద ఎత్తున క్రైస్తవ జనులు హాజరయ్యారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332